
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 30
మార్చి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# చెత్త ముఖ్యమంత్రిని
# చెత్తలో కలపండి....


తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పరిచయం చేస్తున్న దృశ్యం.తున్న చంద్రబాబు నాయుడు


ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని పరిచయం చేస్తున్న దృశ్యం


ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

- జగన్ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- నా పేరు చెప్తే కియా, పట్టిసీమ, ఉద్యోగాలు గుర్తొస్తాయి...నీ పేరు చెప్తే గుర్తొచ్చేది ఒక్కటి చెప్పు జగన్
- కలియుగం అంటే హత్యలు చేసి నీలా నిస్సుగ్గుగా అబద్ధాలు చెప్పడమే
- సునీతారెడ్డికి న్యాయం చేయకపోగా వేధిస్తావా.?
- వైసీపీ ఇంటికి పోవాలి...యువతకు ఉద్యోగాలు రావాలి
- ప్రజలు ఓటు వేసేటప్పుడు జగన్ బాదుడు ప్రతి ఒక్కరికీ గుర్తుండాలి
- ప్రజల కోసమే మూడు పార్టీల పొత్తు-ఫ్యాన్ ను చిత్తు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- ఉదయగిరి ఎమ్మెల్యేగా సురేష్ ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించండి
- ఉదయగిరి నియోజకవర్గం, వింజమూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- బహిరంగ సభలో పలువురు వైసీపీ నేతల చేరిక...కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

**వింజమూరు,(మేజర్ న్యూస్ )** రాష్ట్ర ప్రజలు పైన చెత్త పన్నులు, నిత్యావసర సరుకులు, కరెంట్ బిల్లులు పెంచిన చెత్త ముఖ్యమంత్రి ని చెత్తలో కలపాలని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన ప్రజా గళం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా నారా చంద్రబాబు నాయుడుమాట్లాడుతూ వింజమూరు దద్దరిల్లుతోంది. ఉదయగిరిలో సైకిల్ దూసుకుపోతోంది. ఎవరన్నా అడ్డం వస్తే తొక్కుకుంటూ వెళ్లిపోండి. ప్రజల్ని చైతన్యం చేయడం కోసం మీ అందరిలో ఉండే ఆవేదన, బాధ అర్ధం చేసుకుని కార్యోన్ముకులను చేయడం కోసం నేను వచ్చానన్నారు రాష్ట్ర దశ..దిశను వచ్చే ఎన్నికలు మార్చబోతుతున్నాయాన్నారు.ఫ్యాన్ ను తుక్కు తుక్కు చేసి పడేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

మిగతా 2లో

## జగన్ పాలనకే ప్రజల మొగ్గు....
## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

- ఓటు అడిగే హక్కు వైఎస్సార్సీపీకే ఉంది
- అభివృద్ధి, సంక్షేమానికి జగనన్న పెద్దపీట
- నందవరం అభివృద్ధికి రూ.11.2 కోట్లు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు (మేజర్ న్యూస్) :** గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పాలన అందించి ప్రజల హృదయాల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, మళ్లీ జగన్ పాలనకే ప్రజలు మొగ్గుచూపిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిపాడు మండలం నందవరంలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలను రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా

మిగతా 5లో

## కావలి నుండే వైసిపి ప్రభుత్వం
## కౌంట్ డౌన్ ప్రారంభమైనది..

కావలి ప్రజాగళం యాత్రలో యుద్ధానికి సిద్ధం.
- బిసిలకు డిక్లరేషన్ చేస్తాం:
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.



**కావలి మేజర్ న్యూస్:** చంద్రన్న ప్రజాగణం యాత్ర కావలి పట్టణంలో శుక్రవారం కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్ ఆర్టీసీ బస్టాండ్ బస్టాండు నుండి కావలి ఆర్డిఓ ఆఫీస్ వరకు ఇటు ఫైర్ ఆఫీసు, ఇటు దంతం వారి వీధిలో మొత్తం పసుపు మయమై సముద్రములా ప్రజలతో ఉప్పొంగింది. స్థానిక ఏఎం బేకరీ ఎన్ టి రామారావు విగ్రహం దగ్గర ప్రజాగళం యాత్ర సభ ప్రారంభించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు బీదారవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న దారణ మారణకాండను తరిమికొట్టాలని

మిగతా 5లో

## తెలుగువాడి ఆత్మగౌరవ
## ప్రతీక తెలుగుదేశం పార్టీ

- ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు కు నేటితో 42 వసంతాలు పూర్తి అయ్యాయి
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర



**నెల్లూరు సిటీ (మేజర్న్యూస్) :** నెల్లూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో టిడిపి 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ మంత్రి ,సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,తాళ్లపాక రమేష్ రెడ్డి ,చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, కొండూరు పోలిశెట్టి, ధర్మారం సుబ్బారావు, రూప్ కుమార్ యాదవ్, రాజా నాయుడు, భూలక్ష్మీ ,పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకును కట్ చేశారు. బీద మాట్లాడుతూ పేదవాడి ఆకలి కేకలు, రైతన్నల ఆవేదన చూసి నాడు అన్న ఎన్టీఆర్ చలించిపోయారు. కార్మిక,కర్షక, పేద, బడుగు,

మిగతా 5లో

# చెత్త ముఖ్యమంత్రిని చెత్తలో కలపండి....



తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి కాకర్ల సురేష్, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరిస్తున్న దృశ్యం.









ఒక్క ఛాన్స్ అన్నాడు...నెత్తి మీద చేయి పెట్టాడు...బుగ్గలు నిమిరాడు..ముద్దులు పెట్టాడు...ఇప్పుడు గుద్దులే గుద్దులు..ఎవరికీ మినహాయింపులేకుండ పోయిందన్నారు.వచ్చిన రైతన్నలను చూస్తే ఉదయగిరి రైతాంగం వ్యథ ఎలా ఉందో తెలుస్తోంది. జగన్ వచ్చాక ఒక్క సాగునీటి పథకం పూర్తైందా.? విత్తనాలు ఇచ్చారా.? బిందు సేద్యానికి సబ్సీడీలు ఇచ్చారా.? యువతకు ఉద్యోగాలు లేవన్నారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ ను ముక్కలు చేసేది యువతే. మీ జీవితాలతో జగన్ ఆడుకున్నారని ఆయన తెలియజేసారు.మెగా డీస్సీ, జాబ్ కేలండర్ ఇచ్చాడా...ఉద్యోగాలు ఇచ్చాడా అన్నారు.మీ తడాఖా ఈ ఎన్నికల్లో చూపించాలని యువతను కోరారు. బాదుడుకు గురైన ఆడబిడ్డల్లో తిరుగుబాటు కనిపిస్తోందన్నారు.వైసీపీ హింసకు ప్రాధాన్యంఇస్తుందని గుర్తు చేశారు.కేసులు పెట్టడం, వేధించడం, బెదిరించడం తప్ప అభివృద్ధి చేతకాని దద్దమ్మ జగన్. తడిగుడ్డతో గొంతు కోసే ప్రభుత్వ మేదో..మీ కోసం ఆలోచించే ప్రభుత్వమేదో ఆలోచించాలన్నారు .ఐదేళ్ల జగన్ నరకానికి, సంక్షేమానికి చెక్ పెట్టే రోజు మే 13. ఇక 45 రోజులు మాత్రమేఉందన్నారు . టీడీపీ, జనసే, బీజేపీ ఆలోచన ఒక్కటే...వైసీపీ ఇంటికి పోవాలి...యువతకు ఉద్యోగాలు రావాలన్నదే మా లక్ష్యం అన్నారు .కరెంట్ ఛార్జీలు తగ్గిస్తా అన్నాడు..తగ్గించాడాఅని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.నేనున్నప్పుడు ఛార్జీలు పెరిగాయా.? రూ.200 వచ్చే కరెంట్ బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది కదా అన్నారు .ఇష్టానుసారంగా అవినీతి చేసి పేదలపై భారం వేసి మీ నడ్డి విరుస్తున్నది జలగ జగనే అన్నారు .ఓటింగ్ కు వెళ్లినప్పుడు పెరిగిన విద్యుత్ ఛార్జీలు గుర్తుకు రావాలి. ఈ ఐదేళ్లలో మీకు మంచి జరిగితే నేనేం మాట్లాడను..నష్టం జరిగితే చర్చించి జగన్ ను ఇంటికి పంపడానికి కంకణం కట్టుకోవాలన్నారు . జగన్ ఎడమ చేత్తో రూ.10 ఇస్తాడు..కుడి చేత్తో రూ.100 లాగుతాడని గుర్తుచేశారు .ఆర్టీసీ ఛార్జీలు, ఇంటిపన్ను, పెట్రోల్, డీజల్ ధరలు, చెత్త పన్ను పెంచడమే కాదు అన్ని ధరలు పెరిగాయన్నారు . వంటనూనె, బియ్యం, పప్పులు, ఉప్పు, చింతపండు రేట్లు పెరిగి చాలీచాలనీ ఆదాయంతో పేదలు బతుకులు చితికి పోతున్నాయాన్నారు .రూ.60 ఉన్న క్వార్టర్ ధర ఇప్పుడు రూ.200 అయింది. మిగతా రూ.140లు ఎక్కడికి పోయిందో తెలుసా అంటూ జగన్ జేబులోకి వెళ్లిందాన్నారు.ఈ మద్యం తాగితే ఆరోగ్యం నాశనం అవుతుందని,బేజులన్నీ గుల్లవుతయాన్నారు . రేట్లు ఎందుకు పెంచావో చెప్పే ధైర్యం జగన్ కి లేదన్నారు.ఎన్నికల ముందు మద్యము నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా అన్నాడు,చేశాడా...మద్య నిషేధం అని ఓటు అడిగే హక్కు జగన్ కి లేదన్నారు.మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడన్నారు. వింజమూరులో కూడా గంజాయి ఉందని తెలియజేసారు. గంజాయి లేని ప్రాంతమే లేదన్నారు.విశాఖ పోర్టు ద్వారా డ్రగ్స్ దిగుమతి చేసి యువతను సర్వనాశనం చేయడానికితెచ్చారన్నారు . మత్తుకు ఒకసారి అలవాటు పడితే మన చేతల్లో ఆరోగ్యం ఉండదుఅని గుర్తు చేశారు . ఉద్యోగులు, పోలీసులకు జీతాలు వస్తున్నాయా మొదటి తేదీన అని అడిగారు.నేను పీఆర్సీ పెట్టి జీతాలు సక్రమంగా ఇచ్చేవాన్ని. కానీ మీరు జీతాలు అడిగితే జగన్ జైళ్లో పెడుతున్నారు కదా అని ఉద్యోగులకు గుర్తు చేశారు.జీతాలు పెంచకపోయినా పర్వాలేదు ఒకటవ తేదీన జీతాలు ఇస్తే చాలు అనే పరిస్థితి వచ్చిందన్నారు . జగన్ మళ్లీ గెలిస్తే మీకు మళ్లీ రివర్స్ పీఆర్సీ వస్తుందని గుర్తు చేశారు.భవన నిర్మాణ కార్మికులకు పనుందా...ఇసుక దొరకుతుందా.? స్టీల్, భారతీ సిమెంట్ ధరలు బాగా పెరిగాయి అన్నారు . దీంతో కార్మికులకు ఉపాధి దొరకడం లేదన్నారు.1978 నుండి ఎమ్మెల్యేగా ఉన్నా...నా జీవితంలో ఇలాంటి వ్యక్తి సీఎం అవుతాడని అనుకోలేదని బాధ పడ్డారు.జగన్ ప్రభుత్వంలో అందరూ బాధితులే..ఎవరూ బతికే పరిస్థితిలో లేరు. ఉపాధి కల్పించే చిన్న కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు .కాంట్రాక్టర్లకు లక్ష కోట్లు బకాయిలు పెట్టి,సాక్షి పత్రిక మాత్రం ప్రకటనలకు కోట్లలో డబ్బులు ఇస్తున్నారన్నారు . అప్పుల బాధతో 43 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకుని చనిపోయారని గుర్తు చేశారు .వివేకా కూతురు సునీతారెడ్డికి జరిగిన అన్యాయం తెలుసుకదా ఆ న్నారు. ఐదేళ్ల క్రితం వివేకాను గొడ్డలితో చంపి సానుభూతి తెచ్చుకుని గెలిచిన సంగతి ని గుర్తు చేశారు .కోడికత్తి డ్రామాలాడాడన్నారు . నేను జగన్ చెల్లెల్లను మ్యానేజ్ చేశానని చూపుతున్నారు అది జగన్ కే సాధ్యం అన్నార. నీ బతకు భయంకరంగా ఉంటుందని తెలియజేసారు. జగన్...ఎల్లప్పుడూ జనాన్ని మోసం చేయలేవు గుర్తు పెట్టుకో అని హెచ్చరించారు .తండ్రి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతుంటే ఆమెపైనే కేసులు పెడుతున్నారు. ఇది తగునా అన్నారు . చంపిన వ్యక్తే ఎవరు చంపించారో చెప్పిన విషయం అందరికి తెలుసన్నారు.హంతకున్ని పక్కన పెట్టుకని ఓటేయాలని అడుగుతున్నావ్ మనసెక్కడ ఒప్పిందని సునీతారెడ్డి ప్రశ్నించారన్నారు . బాబాయిని ఎవరు చంపారో చెప్పి ఓట్లు అడిగే దమ్ము జగన్ కి లేదన్నారు. వివేకాను ఎవరు చంపారో అందరికీ తెలుసు అన్నారు.హత్య చేయించిన వారిని అరెస్టు చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకున్న విషయం అందరికి తెలుసన్నారు . ఎదుటువారిపై విమర్శలు చేసి బతకాలని చూస్తున్నారన్నారు .గొడ్డలితో నరికిన వాన్ని కాపాడి,బాధితులపై నేరం మోపుతున్నావు చూడు అదే కలియుగంఅన్నారు.చెల్లికి న్యాయం చేయకపోగా వేధిస్తున్నావు చూడు అది కలియుగము అన్నారు.హత్య చేసిన వారిని అరెస్టు చేయడానికి వచ్చిన సీబీఐపై కేసు పెడితే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు చూడు అది కలియుగంఅన్నారు. హత్యలు చేసి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పేవాళ్లు సీఎంగా ఉండటమే కలియుగంఅన్నారు.ఆయనకు ఎవరూ లేరంట..పేపరు, టీవీ లేవు అంట ఒంటరి వాడంట,దాడి చేస్తున్నారంట,నువ్వు చేసిన పాపానికి చేస్తున్న దాడికి అందరూ ఒకటయ్యారు జగన్అని గుర్తు చేశారు.ఒక దోపిడీ దారుడు, విధ్వంసకారుడు, అహంబావి రాష్ట్రాన్ని నాశనం చేస్తుంటే అందరూ ఒకటి కావాలని ఆయన పిలుపునిచ్చారు. సంపద సృష్టించడం, ఉద్యోగాలు ఇవ్వడం, బంగారు భవిష్యత్తు చేయడం తెలిసిన పార్టీ టీడీపీ పార్టీ యే అన్నారు.రాష్ట్రం కోసం పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చారన్నారు . వైసీపీ విముక్త రాష్ట్రం కోసం ముందుకు వచ్చారన్నారు . బీజేపీ కూడా ముందుకు వచ్చిందన్నారు . రూ.10 లక్షల కోట్లు జగన్ అప్పులు చేశాడని వాటిని తీర్చి అభివృద్ధి చేయాలన్నారు.ఉదయగిరి నుండి బయటకు వెళ్లిన వారు బాగుపడ్డారుకానీ,ఇక్కడున్న వాళ్లు బాధపడుతున్నారన్నారు.రాష్ట్రంలోని అందరూ బాధపడేవాళ్లే...టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి మీ జీవితాల్లో వెలుగులు నింపాలని కలిశాయని గుర్తు చేశారు.కేంద్రంలో ఉండే ప్రభుత్వం వస్తే నిధులు వస్తాయి...పనులకు అనుమతులు వస్తాయని గుర్తు చేశారు .ప్రజల కోసమే పొత్తుఅని,వైసీపీని చిత్తు చేయడం కోసంనిండు మనసుతో దీవించాలని ప్రజలను కోరారు.రాష్ట్రం విడిపోయాక పోలవరం, అమరావతి కోసం పని చేస్తే వాటిని విధ్వంసం చేసిన ఘనత జగన్ దే అన్నారు.3 రాజధానులతో మూడు ముక్కలాటలాడి చివరకు రాజధాని లేకుండా చేశారన్నారు .చిన్న పనికి కూడా పక్కరాష్ట్రాలకు వెళు న్నారన్నారు . పోలవరం పూర్తి చేస్తే గోదావరి నీళ్లను నదుల అనుసంధానంతో సీమకు, ఉదయగిరి కి వచ్చేవి సస్యశ్యామలం అయ్యేదన్నారు . సంపద సృష్టిస్తాం,ఆదాయం పెంచుతామని తెలిపారు . సూపర్-6 పథకాలు జగన్ అసాధ్యం అంటున్నరన్నారు .అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం టీడీపీ, ఎన్డీయేకే సాధ్యమన్నారు.నీ లాగా దోచుకుంటే అసాధ్యం అవుతుందిగాని కష్టపడితే ఏదైనా సాధ్యం అవుతుందని గుర్తు చేశారు.మహిళల్ని శక్తి వంతమైన మహిళలుగా తీర్చిదిద్దుతూ అందుకోసం ఆడబిడ్డ నిధి కింద 18-59 ఏళ్ల మహిళలకు రూ.15 వందలు ప్రతినెలా అందిస్తామన్నారు.ఆంక్షలు, నిబంధనలు లేకుండా అందిస్తామన్నారు.తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు ప్రతి యేటా ఇస్తామని తెలియజేసారు.దీపం పథకం ద్వారా యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు . మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు.అన్నదాత కింద రూ.20 వేలు పెట్టుబడి నిధి అందిస్తామన్నారు.సబ్సీడీలు, డ్రిప్ అందించి రైతును రాజును చేస్తామన్నారు.ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలుఇస్తూ .ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ.3 వేల భృతి అందిస్తామని హామీ ఇచ్చారు.మెగా డీఎస్సీ పైనే తొలి సంతకంచేస్తామన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలను వైసీపీలాగా అమ్ముకోకుండా అర్హత ఉన్నవాళ్లకు ఇస్తామన్నారు.పోలీసు నియామకాలు చేపడతామన్నారు.వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీరు అందిస్తామన్నారు . బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు.జగన్ ఐదేళ్లలో ముక్కుతూ పెన్షన్ రూ.3 వేలు చేశాడన్నారు . మన ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటికి వచ్చి పెన్షన్ ను నెలకు రూ.4 వేలు అందిస్తామన్నారు.. ఒక నెల తీసుకోకపోయినా రెండో నెల, రెండో నెల తీసుకోకపోయినా 3వ నెల కచ్చితంగా ఇస్తామన్నారు.బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామన్నారు.టీడీపీకి బీసీలే వెన్నెముకన్నారు . సబ్ ప్లాన్ తెచ్చి బీసీలకు న్యాయం చేస్తామన్నారు.మాదిగలకు న్యాయం అని హామీ ఇచ్చారు.సామాజిక న్యాయానికి పెద్దపీట టీడీపీ వేస్తే...సామాజిక అన్యాయం చేసిన పార్టీ వైసీపీదే అన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.నేను ఏం చేశానో చరిత్ర తిరగేస్తే 9 సార్లు డీఎస్సీ వేశాను, ఎన్టీఆర్ 2 సార్లు డీఎస్సీ ఇచ్చారరన్నారు.ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా జగన్ ఇవ్వలేదన్నారు .నా పేరు చెప్తే హైటెక్ సిటీ, కియా పరిశ్రమ, పట్టిసీమ ప్రాజెక్టు, విమానాశ్రయం గుర్తొస్తాయి కానీ నీ పేరు చెప్తే గుర్తొచ్చేది ఒక్క మంచి పని చెప్పు జగన్ అన్నారు. జగన్ పిడిగుద్దలకు చివరి రోజులు వచ్చాయన్నారు . రూ.2 లకు కిలోబియ్యం, పక్కా ఇంటి నిర్మాణం, రూ.50లకే విద్యుత్ ఇచ్చింది ఎన్టీఆర్ దే అన్నారు. విదేశీ విద్య, అన్న క్యాంటీన్, చంద్రన్నబీమా ఎవరు పెట్టారు..మేమే పెట్టాం. జగన్ పుట్టకముందే తిరుపతిలో ఎన్టీఆర్ అన్నదాన కార్యక్రమాన్ని తెచ్చారరన్నారు.దాన్ని జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని గుర్తు చేశారు.అప్పులు చేసి బటన్ నొక్కుతున్నావ్..ట్యాంకులో నీళు ఉంటేనే వస్తాయి...లేకుండా కుళాయి తిప్పితే బురద వస్తుందికాసేపు ఆగితే అది కూడా రాదనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు.వేమిరెడ్డికి పోటీగా ఏ2 వచ్చాడన్నారు.బిర్యానీ, క్వార్టర్ బాటిల్ ఇస్తాం రండి అంటే విజయసాయిరెడ్డి సభ నుండి జనం పారిపోయారన్నారు.సిద్ధాంత పరంగా వస్తేనే సభల్లో ఉంటారు..అద్దెకు వస్తే నిలబడకుండా వెళ్లిపోతారన్న విషయం తెలుసుకోవాలన్నారు.. దోపిడీ కోసం వచ్చిన వారిని కాదు...ప్రజాసేవ కోసం వచ్చిన వారి ఆశీర్వదించండి అన్నారు.

• ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు కుళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.. కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. తాగు, సాగు నీరు అందించేందుకు వెలుగొండ ప్రాజెక్టు, సోమశిల నార్తె కెనాల్, పెద్దిరెడ్డి పల్లె రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణం, షాదీ మంజిల్ అభివృద్ధికి నిధుల, ఉదయగిరి కోట అభివృద్ధి, వింజమూరులో సమ్మర్ స్టోరేజీ ఏర్పాటు చేస్తామన్నారు.ఉదయగిరికి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇస్తామన్నారు. మాకు ఓటేస్తే పెట్టుబడులు వస్తాయి...మీ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేసారు.. మాకు ఓటేస్తే మీ పంటలకు గిట్టుబాటు ధర వస్తుంది...మీ పొలాలకు నీళ్లు వస్తాయన్నారు. మాకు ఓటేస్తే ఉపాధి దొరకుతుంది..మీ గ్రామాలకు మంచి రోడ్లు వస్తాయన్నారు.మాకు ఓటేస్తే మహిళలకు భద్రత ఉంటుందన్నారు. మాకు ఓటేస్తే ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు వస్తాయి...ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని తెలియజేశారు. తోలుకొచ్చిన జనంతో రోజుకో మీటింగ్ పెడుతున్నారన్నారు.జగన్...కానీ నేను నేరుగా మీ ముందుకే వస్తున్నా. కేంద్రంలో 400 పైగా ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రంలో 160కి పైగా అసెంబ్లీ సీట్లు వస్తాయని చెప్పారు.. నన్ను ఎన్ని విధాలా బూతులు తిట్టి ఇబ్బంది పెట్టినా మీకోసం పని చేస్తున్నానన్నారు.రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో నిలబెడతామని హామీ ఇచ్చారు.14 ఏళ్లలో సీఎంగా ఉన్నప్పుడు ఎంత చేశానో...రాబోయే 5 ఏళ్లలో అంతకంటే మిన్నుగా పని చేసి చూపిస్తాను అని అన్నారు.జగన్ ఐదేళ్లు పాలించి 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని అందరి బతుకులు అంధకారం అయ్యాయని బాధ పడ్డారు.ఈ ఎన్నికల్లో కాకర్ల సురేష్ ని శాసన సభ్యులు గా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యులు గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలన్నారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత కు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి చంద్రబాబు అని, యువత సైనికులుగా పనిచేసి తనతో పాటు ఏడు నియోజక వర్గాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికలతో అవినీతి, అరాచక పాలన ను అంతం చేద్దామన్నారు.ఉదయగిరి నియోజకవర్గం మెట్ట ప్రాంత రైతులను అన్నివిధాలా తెలుగుదేశం పార్టీ ఆదుకొంటుందాన్నారు వెలుగొండ ప్రాజెక్టు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి ప్రజల ఆరోగ్య సమస్యలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలు సౌకర్యాలు కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి,ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిలు మరియు ఎనిమిది మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వింజమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా ఆవిష్కరణ చేసిన కాకర్ల



**వింజమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఏర్పాటు చేసి యున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, తెలుగుదేశం జెండాను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉత్తేజం ఉట్టిపడుతూ తెలుగుదేశం జెండా రెపరెపలాడింది, దీంతో తెలుగు తమ్ముళ్లు ఆనందంతో తెలుగుదేశం జిందాబాద్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ యుగపురుషుడు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు 1982లో స్థాపించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం జెండాను ఎగరవేయడం ఆనందంగా ఉందన్నారు. 42 వసంతాలు పూర్తిచేసుకుని ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని సుమారు 23 సంవత్సరాలు అధికారాన్ని చేపట్టిన తెలుగుదేశం పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తుందని ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అతిరథ మహారథులు టిడిపి నేతలు నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బుచ్చి భేతెలు ప్రార్థనా మందిరంలో వేమిరెడ్డీ దంపతుల ప్రార్థనలు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:** గుడ్ఫ్రైడేసందర్భంగా బుచ్చిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ నగర్ లో ఉన్న బేతేలు ప్రార్థన మందిరంలో శుక్రవారం టిడిపి ,జనసేన ,బిజెపి పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కోవూరునియోజకవర్గతెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,తనయుడు అర్జున్ రెడ్డి.చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ ద్వారా ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీసస్ జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శమని, తన ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహానుభావులు అన్నారు. కరుణామయుడు జీసస్ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నేతలు, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, శివరామకృష్ణారెడ్డి, ఎం.వి శేషయ్య, పురుషోత్తం బత్తల హరికృష్ణ , దుగ్గిశెట్టి హరినాథ్, ఉసురుపాటి ప్రసాద్, శంకర్, కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, జూగుంట కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సోదరుల ఆశీర్వాదం శ్రీకృష్ణ భగవాన్ ఆశీర్వాదమే

**- రౌడీలు, గుండాలు, భూకబ్జాదారులకు చోటు ఇవ్వొద్దు**

**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**

**- కనుపర్తి పాడులో యాదవులతో ఆత్మీయ సమావేశం**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** ప్రేమ, ఆప్యాయతలు కలిగిన యాదవ సోదరులు ఆశీర్వదిస్తే... శ్రీకృష్ణ భగవానుడు ఆశీర్వాదం ఇచ్చినట్లేనని నెల్లూరు గ్రామీణ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కనుపర్తిపాడు గ్రామంలో యాదవ సోదరుల ఆత్మీయ సదస్సుకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తో కలిసిఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ నమ్మకాన్ని ఎక్కడ కూడా వమ్ము చేయకుండా నెల్లూరు రూరల్ నియోజకవర్గంను అన్ని రంగాలలో నంబర్ వన్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎక్కడా కూడా రౌడీయిజం, గుండాయిజం, దౌర్జన్యాలు, భూ కబ్జాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు యాదవ్ సమక్షంలో దేవరాల వెంకటరమణయ్య ఆధ్వర్యంలో మద్ది బోయిన భాను యాదవ్, మద్దిబోయిన కృష్ణ యాదవ్, ఉడత సుధాకర్ యాదవ్, ఆవుల రమేష్ యాదవ్, నీళ్ల కృష్ణ యాదవ్ తదితరులు వైఎస్ఆర్సిపిలో చేరారు. పార్టీలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యాదవ సోదరులను మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. నగర మేయర్ పోట్లూరు స్రవంతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, 24వ డివిజన్ ఇన్చార్జిలు నీళ్ల సునీల్ యాదవ్, ఉడత మురళి యాదవ్, రామలింగారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఇసనాక సురేంద్ర రెడ్డి, అన్నపరెడ్డి శేఖర్, సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధి

**- వైసీపీ ప్రభుత్వంపై ప్రజల నుండి స్పందన అద్భుతం**

**- 36వ డివిజన్లో ఆదాల తనయ హిమబిందు ఎన్నికల ప్రచారం**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** గడచిన ఐదు సంవత్సరాల వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని స్థానిక ప్రజలు చెప్పడం సంతోషకరంగా ఉందని ఆదాల ప్రభాకర్ రెడ్డి తనయ ఆదాల హిమ బిందు చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 36వ శుక్రవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతికేళ్ల రాజకీయ జీవితంలో తన తండ్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తన కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రజల్లో ఆయనకున్న అభిమానం, గౌరవం చూస్తుంటేనే అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆదరించాలని ఆమె ప్రజలను కోరారు. తన తండ్రి చివరిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ జి జి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ కాకుటూరు లక్ష్మీ సునంద, క్లస్టర్– 1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జే సి ఎస్ నాయకులు దారా వంశీ, పఠాన్ అస్లాం ఖాన్, కొండేటి శివారెడ్డి, వై శ్రీనివాసులు రెడ్డి, బాబ్జి యాదవ్ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమలు లేని నెల్లూరు నగరమే నారాయణ లక్ష్యం

**- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరునారాయణ సతీమణి రమాదేవి**

**- 42,15వ డివిజన్‌లలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ**

**- రమాదేవికి ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు**



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం 42,15వ డివిజన్‌లోని ఖుద్దూస్ నగర్ ఆర్చ్, నందనం పార్క్, పుట్ట వీధి తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ముందుగా రమాదేవికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు. నెల్లూరు నగరంలో ఏ డివిజన్ కెళ్లినా... ప్రజలందరూ ప్రధానంగా దోమలు సమస్య అధికంగా ఉందని...దానిని వెంటనే పరిష్కరించాలని నా దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. నారాయణ ప్రధాన అజెండా కూడా దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దడమేనని చెప్పారు. ఆయన మాటలు చెప్పే వ్యక్తి కాదని...పని చేసి చూపించే వ్యక్తి అని కొనియాడారు. సార్ చేసిన ప్రతీ అభివృద్ధిని ప్రజలెవరూ మరచిపోలేదన్నారు. మళ్లీ...నారాయణ సార్ వస్తేనే...నెల్లూరు అభివృద్ధి జరుగుతుందని...దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దుతారన్న నమ్మకం మాకుందని...తప్పకుండా మా సార్ గెలిపించుకుంటామని...ఆ బాధ్యత మాపై ఉందని ప్రజలు అంటుండడం నిజంగా చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ పవిత్ర రంజాన్ మాసంలో మాట చెప్పామంటే...ఆ మాటకి కట్టుబడి ఉంటామని...ఈ సారి మాట ఓటు సైకిల్‌కేనని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఖాయమని...ప్రజల సమస్యలన్నీ తీరిపోవడం తథ్యమని రమాదేవి ప్రజలకి హామీ ఇచ్చారు. ఎంపీగా ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు.

## ముస్లింలకు "కంచి " ఇఫ్తార్ విందు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పెద్ద మసీదు, టేక్కే మసీదు వద్ద ముస్లిం సోదరులకు 450 మంది ముస్లింలకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ఏడాది నుండి రోజుకు దాదాపు 6నుండి 7వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ నిత్యాన్నదాన ప్రధాతగా ఉన్న విషయం తెలిసిందే. కాగా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉండగా పరమేశ్వర రెడ్డి 450 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంచి పరమేశ్వర్ రెడ్డి అల్లుడు జి సత్యనారాయణ రెడ్డి, సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మల్లవరపు జయంద్ర ప్రసాద్ రెడ్డి,కె. వి. శేషారెడ్డి, అచ్చోలు నార సింహారెడ్డి, నెల్లూరు వీరారెడ్డి, రామిరెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి గెలుపే... మాదిగల గెలుపు..

## మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు.. సూర్య పాక

## వాసుదేవరావు మాదిగ ..



**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్..**సర్వేపల్లి నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి సోమిరెడ్డి గెలుపే మాదిగల గెలుపు అని ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరిపాక వాసుదేవరావు మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం గుంటూరులో జరగబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. శుక్రవారం స్థానిక పొదలకూరులోని అంబేద్కర్ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి గెలుపే.. మాదిగల గెలుపు అనే నినాదంతో సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డిని, కూటమిలో పార్లమెంట్ ఎలక్షన్ లో వరప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాదిగలకు అన్యాయం జరిగిందని , మాదిగలకు న్యాయం జరగాలంటే రాష్ట్రంలో కూటమితో ఉన్నా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని, రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాలని, దానికోసం ప్రతి ఒక్క మాదిగ సోదరులు ఉమ్మడిగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు..

## గుడ్ ఫ్రైడే వేడుకలలో : జనసైనికులు

**నెల్లూరు మేజర్ న్యూస్** మన కోసం ఒకరికి అక్కడ శిలువ వేశారు. మన తప్పులను ఒకరు స్వీకరించారు. ఆ ప్రభువు రుణం ఎప్పటికీ తీర్చలేనిది. ఏసుప్రభువును అప్పటి పాలకులు కొరడాలతో కొట్టారు. ఆయన తలపై ముళ్ల కిరీటాన్ని ఉంచారు ఆయనతో బలవంతంగా శిలువను లాగించారు అత్యంత దారుణంగా హింసించారు చివరకు శిలువకు వేలాడదీశారు ఇలా సామాన్య ప్రజల కోసం పోరాడి వారికి అండగా నిలిచి వారి కష్టాలను తన కష్టాలుగా స్వీకరించిన ఆయన అన్నీ త్యాగాలే చేశారు. వాటిని స్మరించుకుంటూ ఏసుప్రభువును కీర్తిస్తూ నెల్లూరు సిటీ కపాటి పాళెం దైవజనులు మరియు భక్తుల తో జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శిలువ మోసి...సొంత సంపాదన నుండి ఎంతో మందికి సేవ చేసిన పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని ప్రజా ప్రభుత్వం లో మరింత సేవ చేసే అవకాశం కల్పించాల్సిందిగా ప్రార్థిస్తూ... జనసేన పార్టీ తరఫున అందరికీ...గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు.

# విజయంలో, సంక్షేమంలో చరిత్రసృష్టించిన తెలుగుదేశం

### - సంస్కరణలతో ప్రజలముంగిటకే పాలన

### - తెలుగుఆత్మగౌరవం ఇనుమడింపు

### మాజీ మంత్రి "ఆనం"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొత్త పార్టీని ఏర్పాటుచేసి అచిరకాలంలో విజయం సాధించడంలో, సంక్షేమకార్యక్రమాల అమలులో, అనేక సంస్కరణలు తేవడంలో చరిత్రసృష్టించిన పార్టీ తెలుగుదేశం అని, టిడిపి ప్రభుత్వం చేసిన సంస్కరణలు పాలనను ప్రజలముంగిటకే చేర్చిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులోని రవితేజకళ్యాణమండపంలోఇటీవల ప్రారంభించిన తెలుగుదేశం ఎన్నికల కార్యాలయంలో శుక్రవారంతెలుగుదేశం ఆవిఆర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. తెలుగుదేశం నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పార్టీపతాకాన్ని ఆవిష్కరించి తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, ప్రాధాన్యతను, ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసిన మహాపురుషుడు, సినీహీరో నటసామ్రాట్ డాక్టర్ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9నెలలకే అధికారం చేపట్టి రాష్ట్రంలో అనేక సంస్కరణలు, సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి చరిత్రసృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1982లో సినిమాహీరోగా రాణిస్తున్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా ప్రయాణించి ప్రచారం సాగించి 9నెలల వ్యవధిలోనే వచ్చి,న ఎన్నికల్లో తలపడి అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీయార్‌దేనని పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక భారతదేశ చరిత్రలోఎక్కడా ఎన్నడూ లేని విధంగా మాండలికవిధానం, ఏకగవాక్షవిధానం, విద్యుత్‌శ్లాబ్‌విధానం, పటేల్,పట్వారి వ్యవస్థ రద్దు తదితర అనేక పాలనాపరమైన సంస్కరణలు తెచ్చి ప్రజలకు పాలన చేరువచేశారని, పేదల సంక్షేమం కోసం 2రూపాయలకే కిలోబియ్యం పథకం, 25రూపాయలకే జనతావస్త్రాలు, పక్కాగృహాలు తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, యువతను రాజకీయంగా ప్రోత్సహించారని, మహిళకు ఆస్థిహక్కు కల్పించారని ఆనం పేర్కొన్నారు. ఎన్టీయార్ ఆశయసాధనకు కృషి చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శులు నారా చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌బాబు తమ పాలనలో ఆయా పథకాలను కొనసాగించడంతోపాటు అన్నివర్గాల సంక్షేమానికి ఇతోధికంగా కృషిచేశారని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని, పార్టీ సభ్యత్వం స్వీకరించిన వారికి భీమా సౌకర్యం కల్పించి వారికి భరోసాగా నిలిచారన్నారు. కాగా గత ఐదేళ్ళ దుష్టవైసిపి పాలనను అంతమొందించేలా టిడిపికి గత వైభవం తెచ్చేలా అందరూ ఈపార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకల స్ఫూర్తిగా అందరూ కృషి చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు,తెలుగురైతు జిల్లా కార్యదర్శి మద్దినేని నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, మాజీ కౌన్సిలర్లు దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, చెరుకూరు పద్మావతమ్మ, గౌరిపర్తి నాగభూషణమ్మ, బొగ్గవరపు శ్రీకాంత్‌నారాయణ, కొత్తపల్లి రమేష్, పట్టణ టిడిపి కార్యదర్శి పల్లవోలు జయాకర్,టిడిపి నాయకులు చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, తోట సుబ్బారావు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు, తోడేటి వెంకటయ్య, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, తోడేటి పెంచలయ్య, ప్రవీణ్, తాటిపర్తి పెంచలయ్య, సాగర్, నాగినేని పెంచలనాయుడు, గోరీషబ్బీర్, పాలేటి శేషారెడ్డి, పరుచూరు చినరమణయ్య, పి.రమణయ్య, నాగులూరు చిన్నబ్బయ్య, చల్లా మోహన్‌రెడ్డి, ఒంటేరు మల్లికార్జున, ఖాదర్‌బాషా, ప్రదీప్‌రెడ్డి, ఖాజామస్తాన్, చెరుకూరు గిరినాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లునాయుడు, తిరుపతినాయుడు, షేక్ రబ్బాని, చంద్రపాటి మంగమ్మ, కోటేశ్వరమ్మ, రవూఫ్, సాబ్జాన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతపాఠశాలకు సిమెంటుబెంచీలు సమకూర్చిన "కాటంరెడ్డి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఈస్కూల్ పూర్వవిద్యార్థి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి 25వేల రూపాయలతన స్వంత నిధుల విరాళంతో సిమెంటు బెంచీలు ఏర్పాటు చేశారు. ఈపాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున అభ్యర్ధన మేరకు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి తమ బెస్ట్‌మిత్రుల వెల్ఫేర్‌ట్రస్ట్ తరపున సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. తనవంతుగా ఈపాఠశాలకు అవసరమైన సహకారం భవిష్యత్తులో కూడా అందిస్తానని రవీంద్రారెడ్డి హామీ ఇచ్చారు. తన దాతృత్వంతో సిమెంటుబెంచీలను ఏర్పాటుచేసిన కాటంరెడ్డికి పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మిలు ధన్యవాదాలు తెలిపారు. ఈ బెంచీలు ఎంతో సౌకర్యవంతమని వారు పేర్కొన్నారు. కాటంరెడ్డి స్ఫూర్తితో ఈపాఠశాల పూర్వవిద్యార్థులు అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఒంటేరు మల్లికార్జున కోరారు.



# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం కరటంపాడుకు చెందిన వైసిపి నాయకుడు, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు కుమార్తె వివాహమహోత్సవం గురువారం జరుగగా స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వల్లభనేని రాజేంద్రనాయుడు-రత్నకుమారిల కుమార్తె జాహ్నవి-వెంకటహరీష్‌ల వివాహం జరుగగా విక్రమ్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించడంతోపాటు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఇతర వివిద పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## జగన్ పాలనకే ప్రజల మొగ్గు.... ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రెండు ప్రభుత్వాలు పాలన సాగించాయని, గతంలో టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుతం వైఎస్సార్సీపీ ప్రభుత్వాలు అందించిన పాలనలో వ్యత్యాసాన్ని గమనించే ప్రజలు ఓటు వేయాలన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో దుస్థితిలో ఉన్న ప్రభుత్వ విద్యను ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని వచ్చాక విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలను చేపట్టారని, దీంతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగిందని అన్నారు. వైద్యంలో అనేక మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటి వద్దకే వైద్యసేవలు అందించేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుంచి రూ.25లక్షలకు పెంచారని, విలేజ్ హెల్త్ క్లీనిక్ ల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయన్నారు.నందవరంలో సంక్షేమాభివృద్ధి కోసం రూ.11.2 కోట్లు నిధులు అందచేయడం జరిగిందని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అందచేశామని అన్నారు. గతంలో పర్యటించిన సమయంలో ఇంటి స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని, రానున్న రోజుల్లో ఆ సమస్యను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మిగిలిన ఉన్న సైడ్ డ్రైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సిమెంటు రోడ్లతో పాటు కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని, రానున్న మన ప్రభుత్వంలో వీటన్నింటిని తప్పక పూర్తి చేస్తామని మీకు హామి ఇస్తున్నామని అన్నారు. గతంలో పించను పొందాలంటే జన్మభూమి కమిటిలకు సలాములు కొట్టాల్సిన పరిస్థితి ఉండేదని, లేదంటే వారి పార్టీ జెండాను మోయాల్సిన పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా పించన్లు మంజూరు చేశారని, రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమానికే అందచేశారన్నారు. సంక్షేమపథకాలు కొనసాగేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ ఆదరించాల్సిన అవసరం ఉందని, ఓటు అడిగే హక్కు వైఎస్సార్సీపీకి మాత్రమే మెనిఫెస్టోలో ప్రకటి ంచిన 99 శాతం హామిలను నెరవేర్చి మళ్లీ ధైర్యంగా ఓటు అడుగుతు న్నామని అన్నారు. చంద్రబాబునాయుడు ఒక్కడే జగనన్నను ఎదుర్కొలేక పొత్తులు పెట్టుకునేందుకు ఢిల్లీ పెద్దలను, సినిమా యాక్టర్లను తీసుకొచ్చుకో వాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే మన పాలన ప్రజలకు ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని, ఇన్నాళ్ల రాజకీయంలో చంద్రబాబునాయుడే కుప్పంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందంటే మన ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలని, తప్పకుండా రానున్న ప్రభుత్వంలో 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీ అభ్యర్థులను గెలిపించేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.

## తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ

బలహీన వర్గాలను ఆదుకునేందుకు కంకణం కట్టుకున్నారన్నారు.సినీ రంగ రారాజుగా వెలుగొందుతూ, దైవాంశ సంభూతుడుగా కొనియాడబడుతున్న అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారనీ తెలిపారు.ప్రాంతీయ పార్టీలను కూటమి గా ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ని ఎదురొడ్డిన ఘనత ఎన్టీఆర్ ది. అని, ప్రాంతీయ పార్టీల కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేషనల్ ఫ్రంట్ కు ఆయన చైర్మన్ గా వ్యవహరించారన్నారు.నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, యూపీఏ ఏదైనా, నేటి ఎన్డీఏ ఐనా 42ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణం లో అనేక ఒడిదుడుకులను అధిగమించి తెలుగుదేశం పార్టీ ముందుకెళ్తోందన్నారు. 42 ఏళ్ళ లో తెలుగుదేశం పార్టీ ని ముందుకు నడిపించే బాధ్యతలను నందమూరి తారక రామారావు దగ్గర నుంచి నేటి నారా చంద్రబాబు నాయుడు వరకు సగౌరవంగా భుజాలకెత్తుకున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో అనేక క్లిష్ట పరిస్థితులు ఏర్పడినా, గెలుపోటములు ఎదురైనా, పార్టీని, నాయకులను సమన్వయ పరుచుకుంటూ ముందుకు సాగిపోయారనీ,రాష్ట్రం లో మళ్లీ తెలుగుదేశం పార్టీ రావాలి...చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.. ఈ రాష్ట్రానికి చంద్రబాబు అవసరమని గుర్తించారన్నారు. నిజాయితీ పరుడుగా, నిప్పులాంటి మనిషిగా, దేశ రాజకీయాలలో ఎటువంటి అవినీతి మరకలేకుండా రాజకీయాలను నడిపిన మహానేత నందమూరి తారకరామారావు అని,రాజకీయాల్లోకి సాధారణ కుటుంబాలని తీసుకు వచ్చిన ఘనత ఎన్టీఆర్ దే. నేనైనా, ఆవిర్భావ సభ్యుడు తాళ్ళపాక.రమేష్ రెడ్డి ఐనా, మిత్రుడు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ఐనా రాజకీయాల్లో మనుగడ సాగిస్తున్నామంటే ఆ మహానుభావుడి చలువేన్నారు.తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ, బడుగు బలహీన వర్గాల పార్టీ, సామాన్యుల పార్టీ, సమాజానికి మేలు చేయాలనే ఆలోచనలతో పుట్టిన మన పార్టీ. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే పార్టీ అని,రాష్ట్ర సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలి. నేటి అరాచక, అవినీతి, దుర్మార్గపు పాలన బారి నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీని అందరూ ఆదరించాలన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ప్రజారంజక పాలన కు నాంది పలకాలని తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను కోరుతున్నానన్నారు.

# కావలి నుండే వైసిపి ప్రభుత్వం కౌంట్ డౌన్ ప్రారంభమైనది.

పిలుపునిచ్చారు. అలాగే కావలి పట్టణంలో వైసిపి నాయకులు చేసిన దురాగకాల గురించి వివరించారు. అలాగే నెల్లూరు జిల్లా టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాగానే యువకులైన 20 లక్షల మందికి ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తారని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత చంద్రబాబు నాయుడుని తెలిపారు. అలాగే కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావలి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ప్రజలకు మంచి పరిపాలన అందించగల శక్తి సామర్థ్యాలు ఉన్న సమర్థవంతమైన నాయకత్వం గల నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలకు ఎంతైనా ఉందని రాష్ట్రం అభివృద్ధి కావాలంటే, జాబు, రావాలంటే బాబు రావాలని తెలిపారు. అంతేకాకుండా ఆడపడుచులకు సంవత్సరమునకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తారని ఇంకా భవిష్యత్తు గ్యారెంటీ బాబు శృతి ఇచ్చిన మేనిఫెస్టోను కూడా అమలు చేస్తారని తెలిపారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ఎన్డీఏ ప్రభుత్వం జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో దుష్ట పరిపాలన అంతం చేసేందుకు మూడు పార్టీలు కలవడం జరిగిందని రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దమన కాండను మీరు చూస్తున్నారని రాష్ట్రంలో కరోనా సమయంలో మాస్క్ ఆడినందుకు ఒక డాక్టర్ని నిలువునా వైసిపి ప్రభుత్వం హత్య చేయించిందని, అలాగే కావలి పట్టణంలో కరుణాకర్ ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలకు, దోపిడీలకు, దమనకాండలకు శ్రీకారం చుట్టింది వైసీపీ ప్రభుత్వమేనని మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొత్త అవతార ఎత్తి పేదలకు ధనికులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో పేదవాడినైనా మీ బిడ్డను నన్ను ఆదరించండి అనే కొత్త అవతారం ఎత్తి ప్రజలను ముఖ్యమంత్రి జగన్ ప్రజలను మోసగిస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని తెలిపారు. అలాగే ఎస్సీలకు చెందిన 27 పథకాలను రద్దు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అలాగే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల రాజ్యాధికారం ఇచ్చింది ఒక టిడిపి ప్రభుత్వం అభిమానని తెలిపారు. అలాగే రాష్ట్రంలో బీసీలకు డిక్లరేషన్ చేస్తామని, ఆక్వారంగాన్ని అభివృద్ధి చేస్తామని, ఎక్కడైతే రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను, జీవోలను మరల పునరావృతం చేస్తామని, అలాగే కావలి పట్టణంలో 100 కోట్లతో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిపరిస్తే ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందించేందుకు పైలాలను నిర్మిస్తే ఆ పైలాన్ని ధ్వంసం చేసిన నిందితులను మా ప్రభుత్వ రాగానే బయటకు తీస్తామని ఆయన తెలిపారు. అలాగే పేదవారికి నిర్మించిన అన్నా క్యాంటీన్ ను మూసి వేయడం దుర్మార్గమైన చర్య అని, అలాగే పొదుపు గ్రూపులు, డ్వాక్రా గ్రూపులను పెట్టినది తెలుగుదేశం పార్టీ అని అలాగే వాలంటీర్ వ్యవస్థను మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కూడా రద్దు చేయబోమని అయితే ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే మాత్రం సహించమని తెలిపారు. అలాగే మా ప్రభుత్వం రాగానే మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మహిళలను మహారాణులుగా చేసే బాధ్యత తీసుకుంటామని అలాగే ఇప్పుడొస్తున్న పెన్షన్ 3000 నుండి 4000 వేలకు పెంచి ప్రతి ఒక్క అర్హుడికి ఇంటి దగ్గరే ఈ పెన్షన్ను అందించేందుకు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. కావలి పట్టణంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అలాగే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని, నాకు ఎంతో నమ్మకం ఉందని కావలి నుండే వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభమైందని ప్రజల ఉత్సాహం, యువత ఉత్సాహం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని కావలికి ఎన్నోసార్లు వచ్చానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం ముగించినారు.

# విద్యుత్ ఆదా... పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ప్రజలు విద్యుత్తును ఆదా చేయాలని,తద్వారా పర్యావరణ పరిరక్షనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గురుకుల పాఠశాల విద్యార్థులచే ఆదివారం ర్యాలీ జరిగింది. అనంతసాగరం మండలం సోమశిల లోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు విద్యుత్ ను ఆధా చేద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో సోమశిల లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ ఆదేశాలతో ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీని చేపట్టారు. మంచి జీవనం కొరకు కలుషితం లేని పర్యావరణాన్ని సమకూర్చుకుందాం అనే విషయాన్ని ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి విద్యార్థులకు సూచించారు. పర్యావరణం పరిరక్షణ, పరిసరాలు పరిశుభ్రత లపై విద్యార్థులు




సామాజిక స్పృహ లో బాధ్యతగా మీ వంతు తోడ్పాటు అందించాలని, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగమోహన్,



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని సున్నవారిచింతల గ్రామ సమీపాన గల వాగు నుంచి అక్రమంగా ఉదయగిరి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఇత్తడి నారాయణ స్థానిక జలవనర ల శాఖ కార్యాలయ సమీపంలో స్వాధీనం చేసుకొన్నారు. ఇసుక తరలింపుకు సంబంధించి ఏలాంటి బిల్లులు లేక పోవడంతో ట్రాక్టర్ను సెబ్ అధికారులకు అప్పగించారు. ఏలాంటి అనుమతుల్లేకుండా ఇసుక తరలించడంతో రూ.10 వేలు జరిమానా విధించినట్లు సెబ్ సీఐ ఎన్వీ రమణమ్మ తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ విస్తృతస్థాయి సమావేశంను జయప్రదం చేయాలి

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** గుంటూరులో ఈనెల30వతేదీన జరుగనున్న ఎమ్మార్పీఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని అందరూ పాల్గొని జయప్రదం చేయాలనిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరిపాక వాసుదేవరావు మాదిగ కోరారు. స్థానిక త్రికోటేశ్వరకళ్యాణమండపంలో నియోజకవర్గ ఇన్చార్జ్లు బొద్దుకూరు మహేష్మాదిగ, తాటిపర్తి లక్ష్మయ్యమాదిగల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసుదేవరావు పాల్గొని ప్రసంగించారు. ఎస్సీలవర్గీకరణ లక్ష్యంగా రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ఎన్డిఏ కూటమికి మద్దతిచ్చేలా ఎమ్మార్పీఎస్ వ్యవపస్థాపకులు మంద కృష్ణమాదిగ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గుంటూరులో సమావేశం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూరిపాక ఉదయకృష్ణమాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణకు కట్టుబడిఉన్న ఎన్డిఏ కూటమికి మద్ధతు విషయమై ఈనెల 30వతేదీ గుంటూరులో విస్రృతస్థాయి సమావేశం జరుగుతుందని, నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాలనుండి ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నెల్లూరు జిల్లాలోని కావలి, వింజమూరుల్లో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించే రోడ్షోలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస, ఎంఎంఎస్, ఎంఎస్పీ నాయకులు గడ్డం ఆదినారాయణమాదిగ, గంగపట్ల లక్ష్మమ్మమాదిగ, ఎన్.అడివయ్య, నల్లిపోగు అంకయ్యమాదిగ, వడ్లపల్లి రమణమ్మ, ఉదయగిరి బాబు, దేవరపాటి మల్లికార్జున, సి.హెచ్.ఆనంద్, కన్నెమరకల తిరుపతి, కె.సుబ్బారావు, కె.నాగవర్ధన్, టి.బాలాజీ, జి.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా కావలిలో టీడీపీకి ఎదురుదెబ్బ

తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి..అల్లూరు లోని తన నివాసంలో తన అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించిన కాటంరెడ్డి చంద్రబాబు కావలి రోడ్ షోలో ఉండగా ప్రకటించటం చర్చనీయాంశంగా మారింది..కావలి నియోజకవర్గంలో షుమారు 30 వేలమంది కి పైగా పేరు పెట్టి పిలవగలిగే చనువు ఉన్న నాయకుడు..కనీసం 20 వేల స్వంత ఓట్లు కలిగిన దీశాలి కాటంరెడ్డి..టిడిపి కి రాజీనామా చేయడంతో సంబరాలు చేసుకుంటున్న కాటంరెడ్డి అనుచరులు..



## గుడ్ ఫ్రైడే వేడుకల్లో

## ఎండి.ఖలీల్ అహ్మద్.



నెల్లూరు (పొలిటికల్) న్యూస్:నెల్లూరు నగరంలోని కపాడిపాళెం సెయింట్ జోసెఫ్ ఆర్.సి.ఎం. చర్చి నందు జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో వైయస్సార్సీపి నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు. శిలువ మోసి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసు ప్రభువును ప్రతిఒక్కరూ నామస్మరణ చేసుకుంటారని, ఆ ప్రభువు కృప అందరికీ వుండి, మానవాళికి మంచి జరగాలన్నారు. శాంతి, కరుణ, ప్రేమ ప్రతిఒక్కరిపై చూపాలని చెప్పిన భగవంతుడు యేసు ప్రభువు అని, ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు. తన రక్తం చిందిస్తున్నా ప్రేమను చూపిస్తూ మానవత్వం చాటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాయల సాహిత్య, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ,ఎస్టీ కాలనీల్లో

## సమన్వయకర్త సోమిరెడ్డి ప్రచారం.



ముత్తుకూరు మార్చి 29 (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని బీసీ, ఎస్టీ కాలనీల్లో శుక్రవారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి ఎంతో చరిత్ర ఉందని అలాంటి పార్టీ పేదల కోసం పనిచేస్తుందని సమన్వయకర్త సోమిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అరాచకాలు అక్రమాలు ఎక్కువగా ఉన్నాయని సమన్వయకర్త విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుపెడకాల కాంతారావు , తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా , షేక్ అలిముత్తు, రెడ్డి పైనం పురం మాజీ ఉప సర్పంచ్ కె విజయ్ కుమార్, మత్స్యకార సంఘ నాయకులు ఎల్లంగారి రమణయ్య, అక్కయ్య గారి ఏడుకొండలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పాతపాటి ఆధ్వర్యంలో టిడిపి లోకి చేరిక



అనంతసాగరం (మేజర్ న్యూస్) అనంతసాగరం మండలం టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆనం సమక్షంలో కొందరు యువకులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పాతపాటి, రాపూరు జనార్ధన్ రెడ్డి, చల్ల నర్సారెడ్డి లు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామారెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనం ను వారు ఘనంగా శాలువాతో సత్కరించారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులు ఆనం సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఆనం గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. మండలంలో పార్టీ తీరు తెన్నులపై ఆనం ఆరా తీశారు

# పునీత అంతోనీ చర్చిలో ఆదాల ప్రత్యేక ప్రార్ధనలు

### - గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువను మోసిన ఆదాల



నెల్లూరు (మేజర్ న్యూస్) పవిత్ర గుడ్ ఫ్రైడే (మహా శుక్రవారం) సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 36వ డివిజన్ ఫతేఖాన్ పేటలోని పునీత అంటోనీ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. క్రైస్తవులకు అతి పవిత్రమైన మహా శుక్రవారం దినమున చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సర్వ సృష్టికర్త, మహోన్నతులైన ఏసుక్రీస్తును శిలువ వేసిన సందర్భంగా గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులందరూ నిర్వహించుకోవడం అందులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల చెప్పారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పునీత అంతోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం శిలువను క్రైస్తవ సోదరులు ప్రత్యేక కీర్తనలు ఆలపిస్తుండగా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మోసారు. క్రైస్తవ సోదరులందరూ గుడ్ ఫ్రైడేను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్, 36వ డివిజన్ ఇన్చార్జ్ పిండి సురేష్, సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సోదరులు అలగర ప్రభాకర్ పాల్గొన్నారు.

# పొదలకూరు నాగార్జున స్కూల్ కు పూర్వవైభవం..

### కొత్తగా విద్యారంగ దిగ్గజాల భాగస్వామ్యం..



పొదలకూరు(సూర్య) మేజర్ న్యూస్..పట్టణంలోని నడిబొడ్డు లో గత నాలుగు దశాబ్దాలుగా ఉన్న నాగార్జున స్కూల్ కు పూర్వవైభవం రానుంది. పొదలకూరులో ప్రముఖ విద్యాసంస్థలుగా పేరుగాంచిన ఓ ప్రైవేటు కళాశాలల నిర్వాహకులు ఈ ఏడాది ఈ స్కూల్ లో భాగస్వాములుగా చేరారు. విద్యాబోధనలో.. ప్రచారంలో దిగ్గజాలైన ఈ కళాశాల నిర్వాహకుల్లో ముగ్గురైన అన్నం సుబ్బారావు, ఎ చంద్రశేఖర్ లు, కృష్ణ పాఠశాలకు గత వైభవాన్ని తీసుకొచ్చే బాధ్యతను భుజాన వేసుకున్నారు. వీరికి అదే కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న జీ.వీ.ఆర్, ఫిజిక్స్ లెక్చరర్ అయిన సునీతా రెడ్డి, నాగార్జున స్కూల్ పూర్వ విద్యార్థి పాపయ్య (సాఫ్ట్ వేర్ ఇంజనీర్) తోడుగా, అండగా నిలిచారు. అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను మండల ప్రజానీకానికి అందించేందుకు వీరు తగు నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ఏర్పాట్లు ప్రారంభించారు. సుబ్బారావు, చంద్రశేఖర్, కృష్ణ ,పాపయ్య, సునీతా రెడ్డి, లక్ష్మీ దర్గా లకు విద్యారంగంలో అపారమైన అనుభవం ఉంది. దీంతో ఈ పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు సన్నాహాలు ప్రారంభించారు. మొక్కవోని దీక్షతో ఆ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల సంఖ్య తగ్గినా.. మంచి ఫలితాల కోసం కృషి చేస్తూ ముందుకు సాగింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఈ పాఠశాలకు చెందిన సమీర అనే విద్యార్థిని 584 మార్కులతో మండల స్థాయి తృతీయ స్థానం సాధించింది. ఆ కాలేజ్ నిర్వహకులు ఈ స్కూల్ లో భాగస్వామ్యం కావడంతో.. ఇప్పటినుంచే ఇతర పాఠశాలల్లో ఉలికిపాటు ప్రారంభమైంది. ఈ పాఠశాలకు ఉన్న భవనవసతి, ప్లే గ్రౌండ్, ఇతర సౌకర్యాలు మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలకు లేవు. విశాలమైన గదులతో పాటు, అత్యాధునిక విద్యా బోధన కు సంబంధించిన సౌకర్యాలు ఉన్నాయి. దీంతో తల్లిదండ్రుల్లో కూడా ఆలోచన మొదలైంది. కార్పొరేట్ సంస్థలు నడుపుతున్న పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించే కంటే.. నాగార్జున స్కూల్ లో తక్కువ ఫీజులతో క్వాలిటీ ఎడ్యుకేషన్ పొందడం మంచిదనే నిర్ణయానికి వస్తున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



ఉదయగిరి మేజర్ న్యూస్.మండల కేంద్రమైన ఉదయగిరి బ ర్ది టీ మెమోరియల్ సెంట్నరీ బాపిస్ట్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలు ఏడుగురు ధ్యానం చేయడం జరిగింది ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ప్రజల రక్షణ కోసం యేసు తన జీవితం త్యాగం చేశారని చెప్పారు అందుకే ఈరోజు అందరూ ఉపవాస దీక్షలు చేసి క్రీస్తును భక్తిశ్రద్ధలతో పూజిస్తారు అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జాషువా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# టిడిపి విజయాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదు.

### -టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు



ఉదయగిరి మేజర్ న్యూస్.జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెం చలబాబుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసమే ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టి వారిని చట్టసభలకు పంపిన ఘ నత ఆయనదేనన్నారు. జరగనున్న ఎన్నికల్లో టీడీపీ కూటమి 160 స్థానాలు సాధించి చంద్రబాబుకు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గాడి తప్పిన రాష్టమ్ గాడిన పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శించేస్థాయి వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి లేద న్నారు. ఆయనకు నెల్లూరులో ఓటుందా . సరిహద్దులు తెలుసా అంటూ విమర్శించారు. సొంత జిల్లా అని చెప్పుకుంటున్న ఆయన నెల్లూరు అభివృద్ధికి ఏం చర్యలు తీసుకొన్నారో చెప్పాలన్నారు. ఒక్క అవకాశం ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెపుతున్నా ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి 1983 నుంచి వారి కుటు నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇచ్చారని, అప్పుడు ఏం చేశారో చెప్పాలన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ విజయానికి ప్రతిఒక్కరు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, నాయకులు బొజ్జా శ్రీ ను రమణారెడ్డి, ఉప్పుటూరి హరి, రమణారెడ్డి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్..**ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పొదలకూరు సీఐ రాం బాబు, ఎస్సై డీ.రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం పొదలకూరు పట్టణంలోని సంగం రోడ్డు కూడలి నుంచి గేట్ సెంటర్ వరకు, అలాగే మండలంలోని చాటగొట్ల గ్రామంలో సాయుధ బలగాలతో (బీఎస్ఎఫ్) కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవచ్చని, ఎవ్వరైనా అడ్డంకులు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## సీఏఏను తక్షిణమే వెనక్కు తీసుకోవాలి.



**ఉదయగిరిమేజర్ న్యూస్.**నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలుకు నిబందనలు ప్రకటించడంతో అన్ని వర్గాలవారు అగ్రహం వ్యక్తం చేస్తున్నారని తక్షిణమే నిబంధనలు, చట్టాన్ని వెనక్కుతీసుకోవాలని లేకుంటే ప్రతిఘటన తప్పదని సీపీఎం నాయకులు కాకు.వెంక టయ్య ఫరిడిన్ బాష, వెంకటేశ్వర్లు పేర్కొనారు.వారు శుక్రవారం పట్టణంలో సిఎఎకు వ్యతిరేకంగా ప్రత్యేక సంచికలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం రాజ్యాంగ విరుద్దమని, దేశ సమైక్యతకు ప్రమాదకరమన్నారు. ఈ చట్టంవల్ల దేశంలో ఉద్రిక్తలు ఏర్పడడం తోపాటు అశాంతి నెలకొంటుందన్నారు. ప్రాదమిక దశలోనే సిఎఎను తిప్పకొట్టాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.ఈ చట్టం అమలుకాకుండా చేసుకునేందుకు ప్రజలంతా ఏకమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన కావ్య క్రిష్ణారెడ్డి.




**కావలి మేజర్ న్యూస్:** శుభ శుక్రవారం సందర్భంగా కావలి నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మానవాళి కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తూ యేసు క్రీస్తు శిలువ వేసుకున్న రోజు గుడ్ ఫ్రైడే అని టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు కావ్య క్రిష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్టర్ కు ముందు వచ్చే శుక్రవారాన్ని గుడ్ ఫ్రైడే గా భావిస్తారన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించాలన్నారు క్రీస్తు శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. అలాగే కావలి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో ఉండాలని ప్రభువును కోరారు. ఈస్టర్ పండుగకు కూడా సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**వరికుంటపాడు మేజర్ న్యూస్:**వరికుంటపాడు హెూలీ మినిస్ట్రీస్ ప్రార్ధన మందిరంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. శుక్రవారం వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లి, నరసింహపురం గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్ధనలతో ప్రారంభించారు ఈ సందర్భం గా హెూలీ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ రెవరెండ్ టి. ప్రేమానందం మాట్లాడుతూ ప్రపంచ మానవాళి కోసం ఏసు క్రీస్తు చేసిన కృషి త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు శేషం దేవదాస్, శేషం ఇసాక్, తాతపూడి రాజశేఖర్,కొండేపోగు అబ్రహం , శేషం వేణు,కొండేపోగు ఐజాక్, కొండేపోగు సువార్త రాజు మరియు విశ్వాసులు పాల్గొన్నారు

# ఏసు మార్గం.. మనకు మార్గదర్శకం

**- ప్రేమ, శాంతి, కరుణ ఆయన ఆయుధాలు**

**- మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి దంపతులు**



**నెల్లూరు సిటీ(మేజర్ న్యూస్)**ఏసుమార్గం మనకు మార్గదర్శకమని నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ అన్నారు. ప్రేమ, శాంతి, కరుణ ఆయన ఆయుధాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నెల్లూరు నగరంలోని సంతపేట ఆర్‌సీఎం చర్చి నందు గుడ్‌ఫ్రైడే సందర్భంగా శిలువు మార్గంలో ... క్రీస్తును సమాధి చేయడం కార్యక్రమంలో నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ , ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డిలు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఆయన గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ ఏసు ప్రభువు దయ వల్ల ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో , సకల అశ్వైర్యాలతో ఉండాలని, ఆ ప్రభువును ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అనంతరం నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం ఎంతో సేవ చేసిన ఏసుప్రభువు మరణించిన మూడవ రోజు శిలువగా ఈ రోజు మన ముందున్నారన్నారు. ప్రజలందరికీ గుడ్‌ఫ్రైడేను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభువు యొక్క ప్రేమ , చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే వేడుకల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.





**నెల్లూరు (మేజర్ న్యూస్)**పవిత్ర గుడ్ ఫ్రైడే సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్ ఫతేఖాన్ పేటలోని పునీత అంటోనీ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు రూరల్ నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. క్రైస్తవులకు అతి పవిత్రమైన గుడ్ ఫ్రైడే రోజు పునీత ఆంటోని చర్చిలో పాల్గొనడం నా అదృష్టమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సర్వ సృష్టికర్త, మహెూన్నతులైన ఏసుక్రీస్తును శిలువ వేసిన సందర్భంగా గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులందరూ నిర్వహించుకోవడం అందులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దుర్మార్గులను కూడా క్షమించిన కరుణామయుడు క్రీస్తు. అందుకే ఆయన యుగకర్త అయ్యాడని, సాటి మనిషిని ప్రేమించడం...బలహీనులకు అండగా నిలవడం కన్నా ఉత్తమమైన ధర్మం లేదన్న క్రీస్తు సందేశాన్ని ఈ గుడ్ ఫ్రైడే సందర్భంగా మననం చేసుకుందామని రూరల్ నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## విద్యుత్ ఆదా... పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ప్రజలు విద్యుత్తును ఆదా చేయాలని,తద్వారా పర్యావరణ పరిరక్షనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గురుకుల పాఠశాల విద్యార్థులచే ఆదివారం ర్యాలీ జరిగింది. అనంతసాగరం మండలం సోమశిల లోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు విద్యుత్ ను ఆధా చేద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో సోమశిల లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ ఆదేశాలతో ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీని చేపట్టారు. మంచి జీవనం కొరకు కలుషితం లేని పర్యావరణాన్ని సమకూర్చుకుందాం అనే విషయాన్ని ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి విద్యార్థులకు సూచించారు. పర్యావరణం పరిరక్షణ, పరిసరాలు పరిశుభ్రత లపై విద్యార్థులు సామాజిక స్పృహ లో బాధ్యతగా మీ వంతు తోడ్పాటు అందించాలని, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగమోహన్,

# నెల్లూరును గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం

**నెల్లూరు అభివృద్ధికి నారాయణ చేసిందేమీ లేదు**

**వేమిరెడ్డి ఒక ఎన్ఆర్ఐ లాంటి వ్యక్తి**

**నారాయణ, వేమిరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండరు**

**నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెడ్డి సహకారంతో నెల్లూరును గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థి వి. విజయసాయి రెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో 5 వ డివిజన్ లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి ఇంటింట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణపురం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసే ముందు జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు అందించిన సంక్షేమ అభివృద్ధి పాలనతో చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పాలన బేరీజు వేసుకొని నిర్ణయం తీసుకోవాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదల అభివృద్ధికి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో అమలు చేయలేదని అన్నారు. మధ్యవర్తులు, దళారులకు ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసి అవినీతి రహిత పాలన అందించారని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థ తెచ్చి ప్రభుత్వం సేవలు ప్రజల ముంగిటకే తెచ్చారని అన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాల్లో అందించని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందించారని అన్నారు. అలాగే కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు వైద్యం, ఆహారం, ఇతర కనీస అవసరాలు దేశంలోనే మెరుగ్గా అందించారని గుర్తుచేశారు. చంద్రబాబు ఒక మాయావి. 14 సంవత్సరాలు సీఎంగా పనిచేసి సాదించిందేమీ లేదని అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత 5 సంవత్సరాలు చంద్రబాబు పాలనలోనూ చేసిందేమీ లేదని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి పాలన మరింత మెరుగ్గా అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోమారు అవకాశం ఇవ్వాలని కోరారు. నెల్లూరు అభివృద్ధికి మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ చేసిందేమీ లేదని అన్నారు. ఆయన పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు అభివృద్ధి చేశానని చెబుతున్నాడని, అయితే అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడం లేదని అన్నారు. రూ. 830 కోట్లు పురపాలక సంఘం పై భారం మోపి నారాయణ వ్యక్తిగతంగా లబ్ధి పొందడం తప్పితే నెల్లూరు అభివృద్ధికి చేసిందేమీ లేదని అన్నారు. అభివృద్ధి విషయంలో ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని అన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ తన హయాంలోనే దాదాపు జరిగిపోయిందని, జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అబద్దాలు చెబుతున్న నారాయణకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఆయన ఒక సూడో ఎడ్యుకేషనలిస్ట్. విద్యను వ్యాపారంగా చేసుకొని, తల్లిదండ్రుల వద్ద డబ్బు పిండడమే లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తి మీకు శాసనసభ్యుడిగా కావాలా అని ప్రశ్నించారు. నారాయణ విద్యాసంస్థలు హింసకు కేరాఫ్ అడ్రస్. ఆ విద్యాసంస్థల్లో ఎంతో మంది విద్యార్థులు చనిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆయన అకృత్యాలను స్వయంగా ఆయన కుటుంబ సభ్యులే బయటపెట్టారని గుర్తుచేశారు. విద్యను వ్యాపారంగా చేసుకొని ఏడాదికి వెయ్యి కోట్లు అర్జించే వ్యక్తి నారాయణ, అందులో సగం చంద్రబాబు పంపిస్తాడు. మిగిలిన డబ్బులో ఏ ఒక్క ప్రజోపయోగ కార్యక్రమం చేయడని అన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సంవత్సరాలు రాజ్యసభ సభ్యుడిగా పదవి అనుభవించి, జిల్లా అధ్యక్ష పదవి అనుభవించి ఒక సాధారణ వ్యక్తి మైనార్టీని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్న అక్కసుతో పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో కలిసిపోయి ఆ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. వేమిరెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు ఉన్నాయని, ఆయన ఒక ఎన్ఆర్ఐ లాంటి వాడని, అటువంటి వ్యక్తి ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండలేడని ప్రజలు గమనించాలని కోరారు.

అంతకు ముందు నెల్లూరు వైఎస్సార్సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ మాట్లాడుతూ నవరత్నాలు అమలుతో సీఎం జగన్ పేదల బ్రతుకుల్లో మార్పు తెచ్చారని, దేశంలో ఏ ఇతర రాష్ట్రం, ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అందించారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎంపి బీదా మస్తాన్ రావు,పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు ఓబిలి రవిచంద్ర, కర్తం ప్రతాప్ రెడ్డి,నుడా చైర్మన్ ముక్కల ద్వారకానాథ్ తదితరులు పాల్గొన్నారు..

# ఏడాది కాలంలో రూ.150 కోట్ల అభివృద్ధి

**.. అభివృద్ధిలో నెల్లూరు ను ఆదర్శంగా నిలుపుతాం**

**... నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే**

**అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**. 22వ డివిజన్ లో ఇంటింటా ఎన్నికల ప్రచారం**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో 150 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 22వ డివిజన్ కార్పొరేటర్ మూల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రాంతాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాల భాగంగా ప్రతి గడపకు వెళ్లి ఆప్యాయంగా స్థానిక ప్రజలను పలకరించారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకతీతంగా ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చేలా అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. నెల్లూరు ఎంపీగా విజయ్ సాయి రెడ్డిని నెల్లూరు రూరల్ లో పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర సేవాదళ్ మలెం సుధీర్ కుమార్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, స్థానిక డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు రాపూరు కొండారెడ్డి, దొడ్ల శేషారెడ్డి, వెంకట్రామయ్య, కార్పొరేటర్లు మొయిల్లా గౌరీ, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, తాళ్లూరు అవినాష్, జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షురాలు షాలిని, వైస్సార్సీపీ నాయకులు నీళ్ల సునీల్ యాదవ్, ఉడత మురళీ యాదవ్, సురేంద్ర రెడ్డి, పుల్లూరు చంద్రమౌళి పాల్గొన్నారు.

## నేడు గొల్లపల్లిలో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పర్యటన

**చేజర్ల,మేజర్ న్యూస్:** మండలంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి 30వ తేదీ శనివారం మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొదట చేజర్ల మండలం బోడిపాడులోని కొండారెడ్డి నివాసంలో నాయకులు క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు గొల్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. రాత్రికి రంజాన్ మాసం సందర్భంగా చేజర్లలోని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఇఫ్తార్ విందులో పాల్గొంటారని పేర్కొన్నారు.

## కోటంరెడ్డి సోదరులతో మాజీ మంత్రి సోమిరెడ్డి భేటీ



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయానికి మాజీమంత్రి సర్వేపల్లి నియోజకవర్గ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. ముగ్గురు నేతలు సుమారు 15 నిమిషాల పాటు ఈ విధంగా రాజకీయ అంశాలకు సంబంధించి చర్చించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తనకు పూర్తి సహకారం అందించాలని కోటంరెడ్డి సోదరులకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు రూరల్ కు సంబంధించి తన వంతు సహాయ సహకారాలు ఇప్పుడు ఉంటాయని సోమిరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందే లక్ష్యంతో టిడిపి శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు.

## వ్యాపారస్తులకు అండగా ఉంటా పసుపులేటి సుధాకర్.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసిబిలిటీ సుధాకర్ ప్రచారంలో భాగంగా శుక్రవారం స్థానిక ట్రంకు రోడ్డు బిజిలి బజారు మార్కెట్ తిరుగుతూ ప్రజలను కలుస్తూ వాళ్లతో మమేకమైతు వాళ్ళ సమస్యలను తెలుసుకుంటూ అండగా ఉంటానని తెలిపారు అనంతరం పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ, కా కావలి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి అభివృద్ధి చేసే బాధ్యత తనదని తాను పుట్టిన కావలి నియోజకవర్గం ప్రజలని అభివృద్ధి చేసుకునేందుకు తానుకు రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ప్రజలందరి మద్దతుతో తాను స్వతంత్ర అభ్యర్థిగా కావలి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుపు పొందుతానని పసుపులేటి సుధాకర్ తెలిపారు.

## నేడు పంగిలికి లక్ష్మీ సాయి ప్రియ.....



**రాపూరు మేజర్ న్యూస్**రాపూరు మండలం పంగిలి గ్రామం నందు శనివారం సాయంత్రం మూడు గంటలకు తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి లక్ష్మి సాయి ప్రియ, ఎన్నికల శంఖారావం, బాబు సురటి భవిష్యత్తు గ్యారంటీ, బాబు సూపర్ సిక్స్ పథకాలు ఎన్నికల ప్రచారం జరుగుతుందని. తెలుగుదేశం పార్టీ రాపూరు మండల అధ్యక్షులు దందువోలు వెంకటేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి రాపూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు, జనసేన, బిజెపి, నాయకులు అనుబంధ సంఘాల కమిటీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, తెలుగు యువత మహిళ విభాగం క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జీలు, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు